RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 143 | శుక్రవారం 02 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

పైలట్ మచ్చార్ ధైర్యసాహసాలు దేశానికి

గర్వకారణం: ప్రధాని మోదీ

ఫ్లైదుబాయ్ విమానంలో దుండగుడి చేతిలో గాయపడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ కుటుంబంతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మాట్లాడారు. మచ్చార్ భార్య, తల్లిదండ్రులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా మచ్చార్ ధైర్యసాహసాలను ప్రధాని కొనియాడారు. 'దుండగుడి చేతిలో గాయపడినా.. మచ్చార్ తన ప్రాణాలకు తెగించి పోరాడారు. శరీరం రక్తమోడుతున్నా దుండగుడితో పోరాడుతూనే కాక్‌పిట్ డోర్ తెరిచారు. దీంతో విమాన ప్రయాణికులు, సిబ్బంది లోపలికి రావడానికి వీలు కలిగింది. తర్వాత వారంతా ఆ దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు.

2 లో..



ప్రయాణికులను కాపాడేది వాళ్లే..

ఎమర్జెన్సీలో జరిగేదేంటో ముందే చెప్పిన హీరో పైలట్

ఫ్లైదుబాయ్ విమాన ప్రయాణికులను విపత్తు నుంచి కాపాడిన పైలట్ స్మిత్ మచ్చార్‌పై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. దుబాయ్–టెల్ అవీవ్ విమానం కోపైలట్ దాడిలో తీవ్రంగా గాయపడ్డప్పటికీ లెక్క చేయని కెప్టెన్ స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపులు తెరిచి నిందితుడి ప్లాన్స్‌ను భగ్నం చేయగలిగారు. అధిక శాతం మంది ఇజ్రాయెలీలు ఉన్న ప్లేన్‌ను హైజాక్ చేసేందుకే స్మిత్‌పై కోపైలట్ దాడి చేశాడని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సుశిక్షితులైన విమాన సిబ్బంది ప్రాముఖ్యత గురించి కొంతకాలం క్రితం పైలట్ స్మిత్ చెప్పిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

2

ఇళయరాజాకు సుప్రీంకోర్టులో

ఎదురుదెబ్బ.. 'ఎన్ ఇనియ పొన్ నిలవే'పై అప్పీల్ కొట్టివేత

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. తాను స్వరపరిచిన ప్రముఖ గీతం 'ఎన్ ఇనియా పొన్ నిలవే'కు సంబంధించిన కాపీరైట్ విషయంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇళయరాజా పిటిషన్ వేశారు.

2

అస్సాంలో 9 మంది

బంగ్లాదేశీయుల అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం..

'మా ఆస్తులు, మీ ఆస్తులపై

విచారణకు సిద్ధం'..

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

2

ఆస్తుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

2

ఓట్ల తొలగింపుపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు.. ఈసీకి హెచ్చరిక

మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(గురువారం) హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు.

బీఆర్ఎస్‌తో పొత్తు

ఉంటుందని ఎవరు అన్నారు?: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ తమ పార్టీ పొత్తు పెట్టుకోదని బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ఏవేనా సరే పొత్తుల్లేకుండా పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. ' బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు? పొత్తును ఎవరూ కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితను కలవమనండి.

2

జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ

దూకుడు.. సెప్టెంబర్‌లో రూ.5,327 కోట్లు

2

40 ఏళ్ల క్రితం నీరజా భానోత్.. నేడు స్మిత్ మచ్చార్.. సేమ్ సీన్ రిపీట్.. కానీ..

2

పైలట్ మచ్చార్ ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణం: ప్రధాని మోదీ

ఇంటర్‌నెట్ డెస్క్:

షైదుబాయ్ విమానంలో దుండగుడి చేతిలో గాయపడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ కుటుంబంతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మాట్లాడారు. మచ్చార్ భార్య, తల్లిదండ్రులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా మచ్చార్ ధైర్యసాహసాలను ప్రధాని కొనియాడారు. 'దుండగుడి చేతిలో గాయపడినా.. మచ్చార్ తన ప్రాణాలకు తెగించి పోరాడారు. శరీరం రక్తమోడుతున్నా దుండగుడితో పోరాడుతూనే కాక్‌పిట్ డోర్ తెరిచారు. దీంతో విమాన ప్రయాణికులు, సిబ్బంది లోపలికి రావడానికి వీలు కలిగింది. తర్వాత వారంతా ఆ దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. లేకపోతే పరిస్థితి చాలా భయంకరంగా ఉండేది. విమానయాన చరిత్రలో మరో ఘోరం జరిగి ఉండేది. ఆ సమయంలో మచార్ చూపిన ధైర్యం, తెగువ అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన వల్లే 174 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారి కుటుంబాల్లో ఆయన సంతోషం నింపారు' అని మోదీ పేర్కొన్నారు. దుండగుడితో పోరాడుతూ గాయపడిన మచ్చార్‌కు అవసరమైన సాయం అంతా చేస్తామని మోదీ భరోసా ఇచ్చారు. కాగా.. అంతకుముందు కూడా మచ్చార్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు చేశారు.

ప్రయాణికులను కాపాడేది వాళ్లే.. ఎమర్జెన్సీలో జరిగేదేంటో ముందే చెప్పిన హీరో పైలట్

ఇంటర్నెట్ డెస్క్:

షైదుబాయ్ విమాన ప్రయాణికులను విపత్తు నుంచి కాపాడిన పైలట్ స్మిత్ మచ్చార్‌పై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. దుబాయ్-టెల్ అవీవ్ విమానం కోపైలట్ దాడిలో తీవ్రంగా గాయపడ్డప్పటికీ లెక్క చేయని కెప్టెన్ స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపులు తెరిచి నిందితుడి ప్లాన్‌ను భగ్నం చేయగలిగారు. అధిక శాతం మంది ఇజ్రాయెలీలు ఉన్న ప్లేన్‌ను హైజాక్ చేసేందుకే స్మిత్‌పై కోపైలట్ దాడి చేశాడని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సుశిక్షితులైన విమాన సిబ్బంది ప్రాముఖ్యత గురించి కొంతకాలం క్రితం పైలట్ స్మిత్ చెప్పిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.కొంతకాలం క్రితం స్మిత్ ఈ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వృత్తిపరమైన సవాళ్ల గురించి చెప్పారు. 'ఆకాశంలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులకు అనారోగ్య సమస్య తలెత్తితే ఏం జరుగుతోందో ఊహించండి. ఆ సమయంలో విమానంలో డాక్టర్ ఉంటే అదృష్టమే. లేదంటే సుశిక్షితులైన విమాన సిబ్బందే ప్రయాణికుల్ని కాపాడగలరు. వారేమీ సర్జరీలు చేస్తారని నేను చెప్పడం లేదు కానీ ఆ సమయంలో తగిన రీతిలో స్పందించేందుకు అవసరమైన శిక్షణ వారికి ఉంటుంది. విమాన సిబ్బంది విషయంలో కొన్ని తప్పుడు అభిప్రాయాలు ఉండటం నిజంగా దురదృష్టకరం. కానీ ఆపద సమయాల్లో ప్రయాణికుల్ని కాపాడేది వారే' అని స్మిత్ నాటి పాడ్ కాస్ట్‌లో వివరించారు.

ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ.. 'ఎన్ ఇనియ పొన్ నిలవే'పై అప్పీల్ కొట్టివేత

ఢిల్లీ,

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. తాను స్వరపరిచిన ప్రముఖ గీతం 'ఎన్ ఇనియా పొన్ నిలవే'కు సంబంధించిన కాపీరైట్ విషయంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇళయరాజా పిటిషన్ వేశారు. ఈరోజు(గురువారం) ఈ పిటిషన్‌పై జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ల ధర్మాసనం విచారణ జరిపింది. 'మూడు పాని' చిత్రంలోని ప్రఖ్యాత గీతం 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదంలో సంగీత దర్శకుడి అప్పీల్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.పాటలోని సంగీతం(ట్యూన్)పై మాత్రమే ఇళయరాజాకు హక్కు ఉంటుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెపింది. సాహిత్యం, సౌండ్ రికార్డింగ్‌పై కాపీరైట్ హక్కులు ఆయనకు చెందవని పునరుద్ఘాటించింది. చిత్ర నిర్మాత నుంచి సౌండ్ రికార్డింగ్‌కు సంబంధించిన హక్కులను పొందిన 'సరిగమ' మ్యూజిక్ లేబుల్‌కు అనుకూలంగా ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సమర్థనీయమేనన్న సుప్రీంకోర్టు పేర్కొంది. 'అఘతియా' చిత్రంలో రీక్రియేటెడ్ వెర్షన్ లైసెన్స్ వివాదంపై ఇళయరాజా దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో మ్యూజిక్ లేబుల్ 'సరిగమ'కు చట్టపరమైన ఊరట లభించినట్లైంది.

అస్సాంలో 9 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం..

ఇంటర్నెట్ డెస్క్:

దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన తొమ్మిది మంది బంగ్లాదేశీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బొంగాయిగావ్ జిల్లాలోని న్యూ బొంగాయిగావ్ రైల్వే స్టేషన్‌లో 9 మంది బంగ్లాదేశ్ జాతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. బొంగాయిగావ్ సరిహద్దు పోలీసులు, ప్రభుత్వ రైల్వే పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో వీరిని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే టికెట్ కౌంటర్ సమీపంలో తొలుత ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సమాచారం సేకరించి మరో ముగ్గురిని కూడా పట్టుకున్నారు. మొత్తం తొమ్మిది మందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వారి గుర్తింపు, భారత్‌లోకి వచ్చిన మార్గం, ప్రయాణ ఉద్దేశం తదితర అంశాలపై విచారణ జరుగుతోంది. వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, 4 బంగ్లాదేశ్ జాతీయ గుర్తింపు కార్డులు, ఒక బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్, మూడు నకిలీ భారతీయ ఆధార్ కార్డులు, 5 రైల్వే టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రాలపై మరింత పరిశీలన జరుగుతోంది.వీరు పొరుగు రాష్ట్రం మీదుగా అస్సాంలోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు . న్యూ బొంగాయిగావ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పని కోసం వెళ్లేందుకు వారు ప్రణాళిక వేసుకున్నారని పోలీసు అధికారి పేర్కొన్నారు. అయితే, వారు భారత్‌లోకి ఏ మార్గంలో ప్రవేశించారు? వారికి నకిలీ భారతీయ గుర్తింపు కార్డులు ఎలా లభించాయి? ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం'.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్,

ఆస్తుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. 'మిమ్మల్ని వదలం.. హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. మా తాతకు చింతమడకలో వందల ఎకరాలు ఉండేవి. ఇందుకు సంబంధించిన వివరాలు కూడా సీఎంకు పంపిస్తా' అని కేటీఆర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు

ఎన్నో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు బాధలో ఉన్నారని.. వారికి 6 గంటల కరెంట్ కూడా రావడం లేదని తెలిపారు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని గుర్తుచేశారు. పాత రోజులు మళ్లీ తీసుకొస్తామని రేవంత్ చెప్పారని.. చెప్పినట్టే ఇబ్బందులు ఉన్న పాత రోజులు తెచ్చారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం, కరెంట్ కొనుగోళ్లపై కమిషన్లు తుస్సుమన్నాయని అన్నారు. ఫార్ములా-ఈపై కేసు పెట్టారని.. ఏం తేల్చారని ప్రశ్నించారు.

సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటనపై

సీఎం రేవంత్ రెడ్డి బాధ ఏంటో ఎవరికీ అర్థంకావడం లేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లలో 35 మంది నేత కార్మికులు చనిపోయారన్నారు. సీఎం రేవంత్ వారిని ఆదుకుంటారని అనుకున్నామని.. రూ.10 లక్షల నష్టపరిహారం ప్రకటిస్తారని ఆశించామని తెలిపారు. శత్రుదేశం మీదకు దండయాత్రకు వెళ్లినట్టు సిరిసిల్లకు వెళ్లారని విమర్శించారు. సీఎం రేవంత్ పర్యటనలో పోలీసులు తప్ప ప్రజలు లేరంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ఓట్ల తొలగింపుపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు.. ఈసీకి హెచ్చరిక

హైదరాబాద్,

: మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(గురువారం) హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు. లేదంటే ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు.. బీజేపీతో కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు.కేవలం హిమాయత్ నగర్ డివిజన్‌లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని దానం అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని మాజీ మంత్రి దానం నాగేందర్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు?: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్:

తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ తమ పార్టీ పొత్తు పెట్టుకోదని బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ఏవైనా సరే పొత్తుల్లేకుండా పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. 'బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అన్నారు? పొత్తును ఎవరూ కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితను కలవమనండి. తరువాత వేరే పొత్తులు కోరుకోవచ్చు' అని కిషన్ రెడ్డి అన్నారు.

జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ దూకుడు.. సెప్టెంబర్‌లో రూ.5,327 కోట్లు

ఢిల్లీ,

దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో సానుకూలమైన వృద్ధి నమోదైంది. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా గణనీయమైన అభివృద్ధి కనిపించింది. జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రాష్ట్రం దూసుకెళ్తోంది. సెప్టెంబర్ నెలలో 18 శాతం వృద్ధితో రూ.5,327 కోట్ల డొమెస్టిక్ జీఎస్టీ రెవెన్యూ నమోదు అయ్యింది. ఆర్థిక సంవత్సరం ప్రారంభం (ఏప్రిల్) నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి అందిన పోస్ట్-సెటిల్‌మెంట్ నా+లా మొత్తం రూ.22,231 కోట్లుగా ఉంది. మొత్తం 18 శాతం వృద్ధి నమోదైంది. జాతీయ సగటు వృద్ధి రేటును తెలంగాణ పన్నుల సేకరణ వెనక్కినెట్టింది.ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జీఎస్టీ వసూళ్లు స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. సెప్టెంబర్ నెలలో రూ.3,599 కోట్ల డొమెస్టిక్ జీఎస్టీ రెవెన్యూ నమోదు అయ్యింది. ఇది 6 శాతం వృద్ధిగా నమోదైంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో ఏపీకి సమకూరిన మొత్తం పోస్ట్-సెటిల్‌మెంట్ నా+లా రెవెన్యూ రూ. 19,598 కోట్లుగా నమోదైంది.18 శాతం వృద్ధి నమోదైంది. సెటిల్‌మెంట్‌ల ప్రక్రియతో పాటు పన్నుల రూపంలో రాష్ట్రాలకు వస్తున్న ఆదాయం ఆశాజనకంగా ఉందని తాజా జీఎస్టీ నివేదిక వెల్లడించింది.

40 ఏళ్ల క్రితం నీరజా భానోత్.. నేడు స్మిత్ మచ్చార్.. సేమ్ సీన్ రిపీట్.. కానీ..

ఇంటర్‌నెట్ డెస్క్:

స్మిత్ మచ్చార్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తున్న పేరు. 31 వేల అడుగుల ఎత్తులో నడుస్తున్న విమానంలో దుండగుడితో వీరోచితంగా పోరాడిన మచ్చార్‌పై ప్రస్తుతం ప్రశంసల జల్లు కురుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా తదితర దేశాల అధినేతలు కూడా ఆయన ధైర్యసాహసాలను కొనియాడారు. కాగా.. మచ్చార్‌లాగే 40 ఏళ్ల క్రితం నీరజా భానోత్ కూడా ప్రయాణికుల ప్రాణాలు కాపాడారు. అయితే, దుండగుడి దాడి నుంచి మచ్చార్ ప్రాణాలతో బయటపడగా.. నీరజ మాత్రం టెర్రరిస్టుల కాల్పుల్లో అమరులయ్యారు. ఆ యోధురాలి గురించి తెలుసుకుందాం.

నాడు ఏం జరిగిందంటే..

అది 1986 సెప్టెంబర్ 5. అమెరికా ఎయిర్‌లైన్స్ ప్యాన్ అమెరికన్ వరల్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 747 విమానం (ప్యాన్ యామ్ ఫ్లైట్ 73) ముంబై నుంచి ఫ్రాంక్‌ఫర్ట్, న్యూయార్క్‌కు బయల్దేరింది. విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ టైంలో నలుగురు టెర్రరిస్టులు.. నకిలీ ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ వాహనం ద్వారా ఆయుధాలతో విమానంలోకి ప్రవేశించారు. నాడు సీనియర్ ఫ్లైట్ అటెండెంట్‌గా ఉన్న నీరజ.. టెర్రరిస్టులు చొరబడిన విషయాన్ని గమనించి, వెంటనే కాక్‌పిట్‌లోని పైలట్లకు కోడ్ భాషలో సమాచారం పంపారు. దీంతో పైలట్లు కాక్‌పిట్ నుంచి రీల్ కేబుల్స్ సాయంతో (సాధారణంగా బోయింగ్ 747 విమానంలో రీల్ కేబుల్స్ అమర్చబడి ఉంటాయి) రన్‌వేపై దిగారు. టెర్రరిస్టులు అమెరికన్ల పాస్‌పోర్టు ఇవ్వాలని అటెండెంట్లను భయపెట్టారు. అప్పుడు విమానంలో మొత్తం 379 మంది ఉన్నారు. కానీ, నీరజ నేతృత్వంలోని టీం సభ్యులు 43 మంది అమెరికా ప్రయాణికుల పాస్‌పోర్టులను రహస్యంగా సేకరించారు. కొన్నింటిని సీట్ల కింద దాచారు. మరికొన్ని పాస్‌పోర్టులను టాయిలెట్‌లో ఫ్లష్ చేశారు. అలా అమెరికన్ల గుర్తింపు బయటకు రాకుండా చూశారు. ఇలా మొత్తం 16 నుంచి 17 గంటలు గడిచిపోయాయి. అప్పటికే విమానంలోని పవర్ యూనిట్, బ్యాకప్ బ్యాటరీలు డ్రెయిన్ అయిపోయాయి.

రంగంలోకి పాక్ మిలిటరీ

బయట ఉన్న పాక్ మిలిటరీ రంగంలోకి దిగింది. విమానాన్ని చుట్టు ముట్టింది. దీంతో టెర్రరిస్టులు ప్రయాణికులపై విచ్చలవిడిగా కాల్పులు జరపడం మొదలుపెట్టారు. నీరజ, ఆమె టీం సభ్యులు ఎమర్జెన్సీ తలుపులను తెరిచి ప్రయాణికులకు రక్షణగా నిలిచారు. టెర్రరిస్టుల బులెట్లు ప్రయాణికులకు తగలకుండా నీరజ అడ్డుపడ్డారు. అంతేకాకుండా ముగ్గురు పిల్లలకు

ఆమె కవచంగా మారి వారి ప్రాణాలను రక్షించారు. టెర్రరిస్టుల తుపాకుల బులెట్లు దూసుకుపోవడంతో ఆమె తన ప్రాణాలను కోల్పోయారు. అప్పటికే పాక్ మిలిటరీ.. విమానంలోకి ప్రవేశించి టెర్రరిస్టులను పట్టుకుంది. విమానంలో ఉన్న మొత్తం 379 మంది ప్రయాణికుల్లో 359 మందిని విమాన సిబ్బంది కాపాడారు. వారిలో నీరజ అమరులయ్యారు. తర్వాతి 1987లో భారత ప్రభుత్వం నీరజకు అశోక చక్ర (మరణానంతరం) అవార్డుతో గౌరవించింది. ఈ అవార్డు పొందిన మొట్టమొదటి మహిళగా, అత్యంత పిన్న వయస్కురాలిగా నీరజ గుర్తింపు పొందారు. అలాగే, నీరజ అనే పేరుతో 2016లో సినిమా కూడా విడుదలైంది. కాగా.. మరో రెండు రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 7న నీరజ 24వ పుట్టినరోజు ఉంది. తన పుట్టినరోజుకు రెండు రోజుల ముందే ఆమె అమరులయ్యారు.

సాయి తేజ ర్యాగింగ్ మృతి కేసులో తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఎన్‌హెచ్ఆర్‌సీ షరతులతో కూడిన సమన్లు

హైదరాబాద్‌లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన బీటెక్ విద్యార్థి సాయి తేజ ర్యాగింగ్, వేధింపుల అనంతరం మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీస=జ) కీలక చర్యలు చేపట్టింది.

ఈ ఘటనపై సభావట్ కళ్యాణ్ న్యాయ శాస్త్ర విద్యార్థి ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. సాయి తేజను సీనియర్ విద్యార్థులు తీవ్రంగా ర్యాగింగ్, వేధింపులకు గురిచేశారని, ఆయన ప్రైవేట్ హాస్టల్‌లో ఉండేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతి చెందే ముందు తనకు ఎదురైన పరిస్థితులను వివరిస్తూ సాయి తేజ సెల్ఫీ వీడియో రికార్డు చేసినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాలేజీ యాజమాన్యం యాంటీ–ర్యాగింగ్ నిబంధనలు, యూజీసీ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని, దీనివల్ల విద్యార్థుల జీవించే హక్కు, గౌరవంతో జీవించే హక్కు, విద్యా హక్కులకు భంగం కలిగిందని ఫిర్యాదుదారు ఆరోపించారు.

ఈ అంశంపై గతంలోనే తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు ప్రతిని పంపి, అవసరమైన చర్యలు తీసుకుని యాక్షన్ టేకన్ రిపోర్ట్ (ూు=) సమర్పించాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది. అయితే, నాలుగు నెలలకు పైగా గడిచినా సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదా చర్యలు లేకపోవడాన్ని కమిషన్ గమనించింది. ఈ నేపథ్యంలో ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 13ను వినియోగించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ, తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి షరతులతో కూడిన సమన్లు (జశీఅఠఱశీఖశ్రీ ాబఎశీఅం) జారీ చేయాలని ఆదేశించింది.

కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసిన ముఖ్య కార్యదర్శి 2026 అక్టోబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు న్యూఢిల్లీలోని మానవ్ అధికార్ భవన్‌లో కమిషన్ ముందు హాజరై, అవసరమైన నివేదికలను సమర్పించాలని ఆదేశించింది.

ఈ ఉత్తర్వుల ప్రతిని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా సమాచారం మరియు అవసరమైన చర్యల కోసం పంపింది.

ఈ కేసు చీస=జ ఝుంవ చీశీ. 69/36/2/2026గా నమోదైంది.

సాయి తేజ ఘటనలో వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, బాధ్యత ఉన్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యాసంస్థల్లో యాంటీ–ర్యాగింగ్ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల భద్రతను నిర్ధారించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్నా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్????

నాగార్జునసాగర్ నియోజకవర్గం

చమాచనపల్లి ,కె.యం.ఆర్ ఫంక్షన్ హాల్

మాడ్గులపల్లి మండలం గోపాలపురం మాజీ సర్పంచ్ బోడ యాదయ్య–మణెమ్మ గార్ల కుమార్తె చి"గాయత్రి లి కుమారుడు చి" గణేష్‌లి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యువత మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పెద్ద కందుకూరులో గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

చేశారు. కార్యక్రమానికి ముందుగా గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి బీర్ల అయిలయ్య గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను దశలవారీగా మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడంలో రేషన్ కార్డులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు రేషన్ కార్డు లేని కుటుంబాలను గుర్తించి వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హత పొందేందుకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద కందుకూరు గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఏర్పడే ఇబ్బందులు కూడా తగ్గుతాయని అన్నారు. గ్రామంలో ఇంకా అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని బీర్ల అయిలయ్య గారు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాస్కుంట చెరువు అభివృద్ధికి కృషి చేయాలి

హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించిన వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో ఉన్న హనుమాస్కుంట చెరువు అభివృద్ధి, పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరుతూ డీసీసీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ హనుమాస్కుంట చెరువు స్థానిక ప్రజలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన జలవనరు అని, చెరువు అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాల సుందరీకరణ, కాలుష్య నివారణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. చెరువు పరిధిలో ఆక్రమణలు, మురుగునీటి సమస్యలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించాలని, చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని హైడ్రా అధికారులను కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హనుమాస్కుంట చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, పుల్లకండ్ల జంగారెడ్డి, పుల్లకండ్ల వెంకట్ రెడ్డి, పుల్లకండ్ల రాజి రెడ్డి, సింగిరెడ్డి రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా కనితి ప్రశాంత్ నియామకం

ఎంఆర్పీఎస్ తెలంగాణ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య గారి ఆదేశాల మేరకు, ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే. దాసి మోహన్ మాదిగ గారు మరియు ఎంఆర్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ గారి సూచనల మేరకు, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ గారి చేతుల మీదుగా ఈరోజు చింతలపాలెం మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా కనితి ప్రశాంత్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకుని బాధ్యతలు అప్పగించారు.

ఈ కార్యక్రమానికి ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్ హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కనితి ప్రశాంత్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కందుకూరి బాల యేసు మాదిగ రుద్ర పొంగు రాజబాబు మాదిగ కనితి రవి మాదిగ కడెం ప్రకాష్ మాదిగ ఆనోకు మాదిగ నందిగామ వెంకటేష్ మాదిగ మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం..

వచ్చే నెల నవంబరు 6వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు అవకాశం...

ఈ ఏడాది నవంబరు 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదుకు అవకాశం పట్టభద్రులైన యువత,ఉద్యోగులు,విద్యావంతులు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి....

అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి....

ఇప్పటికే జాబితాలో పేరు ఉన్నవారు సైతం కొత్త ఫారం--18 ద్వారా మళ్లీ దరఖాస్తు చెలి....

ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకొనే అవకాశం

2027 మార్చిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

మహబూబ్‌నగర్–రంగారెడ్డి– హైదరాబాద్ వరంగల్– ఖమ్మం–నల్గొండ..

నేనావత్ దేవరన్ నాయక్
యువనేత – దేవరకొండ

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఏదీ పారదర్శకత?

రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన గ్రాడ్యుయేట్ ఎన్నికల తంతుకు ఎన్నికల సంఘమే భిన్నంగా వ్యవహరిస్తుందా? అనే ఆలోచనకు ఎన్నికల కమిషన్ నిర్ణయాలు, నియమాలు అద్దంపడుతున్నాయి. ఈ నెల 28 నుండి రెండు గ్రాడ్యుయేట్ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చింది. తొలి చర్యగా ఓటర్ల నమోదు, జాబితా తయారీ షెడ్యూల్ విడుదల అయింది. అటు తర్వాత రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుంది.

అయితే గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రక్రియ సరళీకరించి నిష్పాక్షికంగా, సహేతుకంగా జరపాల్సి ఉండగా ఎన్నికల సంఘమే పారదర్శకతకు తిలోదకాలు వదిలి రాజకీయ పక్షాలు కబంధ హస్తాలకు తమ విచక్షణాధికారాలను పళ్ళెంలో పెట్టి అప్పగిస్తున్నాయి. గతంలో ఉన్న ప్రక్రియ ఓటర్ల జాబితాలో చనిపోయిన వారిని తొలగించి, కొత్త వారిని చేర్చుకోవడం ద్వారా ఓటర్ల జాబితా అప్ డేట్ చేసేవారు. తాజాగా ఈ నెల 28న ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం తిరిగి అందరు గ్రాడ్యుయేట్‌లు తమ ఓటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి ఇది గ్రాడ్యుయేట్‌లకు సమయం వృథాతోపాటు, ఖర్చులను కూడా నెత్తినవేసే చర్యనే! ఉదాహరణకు ఖమ్మం, నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానం తీసుకుంటే మధ్యలో ఓ శాసనమండలి సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి శాసనసభకు ఎన్నికై శాసనమండలి సభ్యత్వం వదులుకోవడం వలన ఉప ఎన్నిక జరిగింది. అంటే మూడుసార్లు ఆరేళ్ల కాలానికి ఈ నియోజకవర్గం గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు కావాల్సిన పరిస్థితి ఉత్పన్నం అయింది. చూడటానికి చిన్న విషయం గానే ఉన్నా చాలా వ్యయ ప్రయాసలతో కూడిన సంక్లిష్టత ఇందులో ఇమిడి ఉంది. గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా రూపకల్పన పారదర్శకంగా, న్యూట్రాలిటీతో రూపొందించాల్సి ఉండగా ఎన్నికల అధికార యంత్రాంగం తమ పనిని తగ్గించుకోవడం కోసం ఓటర్ల నమోదు సంక్లిష్టతలో పెట్టడంతోపాటు, ఓటర్లనే అందుకు కర్త, కర్మ, క్రియగా చేయడం ద్వారా అన్యోపదేశంగానే రాజకీయ పక్షాల అత్త పెత్తనానికి బాటలు పరుస్తోంది. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో, గెజిటెడ్ అధికారుల ధ్రువీకరణ సంతకంతో అందజేయవలసి ఉంటుంది. గతంలో ఎన్నికల సంఘం అనుమానం వచ్చిన సందర్భంలో గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పై యూనివర్శిటీ నుండి తామే విచారణ కోరి నిర్ధారణ చేసుకునేది. ప్రస్తుతం ఆ పని గెజిటెడ్ సంతకం పేరుతో ఓటర్లపైనే మోపారు. ఇక ఎన్నికల సంఘం 'సర్' వ్యవస్థీకరణలో చేసిన బియల్ఓ వ్యవస్థ ద్వారా గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా సవరణ చేసే అవకాశం ఉన్నప్పటికీ తిరిగి ఎవరికి వారు దరఖాస్తు చేసుకోవాలనే విధానం రాజకీయ పక్షాల ప్రత్యక్ష ప్రమేయానికి కారణం అవుతుంది. రాజకీయ పక్షాలకు ఉన్న యంత్రాంగం ఓటర్ల చేర్పింపులో శిబిరాలు ఏర్పాటు చేసి తమకున్న శక్తియుక్తులను అన్నీ ఉపయోగించుకోవడం వలన ఓటర్ల చేర్పించే సమయం లోనే ఆ పక్షానికి ఓటర్లు దగ్గరగా చేయబడుతున్నారు. ఓటర్ల నమోదు పత్రాలు సామూహికంగా ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ రాజకీయ పక్షాలు ఎక్కడా నిబంధన పాటించిన దాఖలాలు లేవు. ఆ పని ఏదో ఎన్నికల సంఘమే అధికార యంత్రాంగంతో చేయించడం వలన నిష్పాక్షికత ఉంటుంది. దాన్ని రాజకీయ పక్షాలకు అవకాశం ఇవ్వడం వలన ఓటర్లను ప్రభావితం చేసే ముందస్తు అవకాశం రాజకీయ పక్షాలకు అన్యోపదేశంగా కట్టబెట్టిబడుతుంది. కనుక రాజకీయ పక్షాల శిబిరాలు ఏర్పాటు చేసే అవకాశం నిరోధించడం, లేదా నిషేధించడం దిశగా ఎన్నికల సంఘం అడుగులు ఉండాలి. ఇక గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కేవలం అభ్యర్థి పేరు బ్యాలెట్ పేపర్లో ముద్రించడం జరుగుతుంది. రాజకీయ పక్షాల అధికారిక గుర్తులు బ్యాలెట్‌లో ఉండవు. అట్లాంటప్పుడు బ్యాలెట్ పేపర్‌లో జాతీయ పార్టీల గుర్తింపు, ప్రాంతీయ పార్టీల గుర్తింపు పేరుతో ముందస్తు ప్రాధాన్యత ఇవ్వడం ఎందుకో అర్థం కాదు. అందుకు బదులుగా నామినేషన్ వేసిన అభ్యర్థులందరికీ ఆల్ఫాబిటికల్ ఆర్డర్‌లో ప్రాధాన్యత నివ్వడం పారదర్శకత ఎందుకు కాదు? పార్టీయేతరంగా జరిగే ఎన్నికలు కనుక గ్రాడ్యుయేట్ బ్యాలెట్‌లో అభ్యర్థుల ఎదురుగా రాజకీయ పక్షాల పేర్లు రాయడం కూడా సహేతుకంగా లేదు. అదే విధంగా నామినేషన్ కు కూడా రాజకీయ పక్షాలకు, స్వతంత్రంగా నామినేషన్ వేసే వారికి ప్రత్యేక నిబంధనలు రూపకల్పన చేయడం, అమలు పరచడం కూడా అన్యాయమే అవుతుంది. గుర్తింపు రాజకీయ పక్షాలకు ముగ్గురు ఓటర్లు, స్వతంత్రులు అయితే పదిమంది బలపరిచాలనే నిబంధన వివక్షాపూరితమే! నామినేషన్ నిబంధనలలో కూడా రాజకీయ పక్షాల బి ఫారం సమర్పణ వరకు ఏదైనా తప్పు జరిగితే దిద్దుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ అదే ఇండిపెండెంట్ అభ్యర్థుల విషయంలో నిర్దాక్షిణ్యంగా దిద్దుకునే అవకాశం లేకుండా నామినేషన్ తిరస్కరిస్తున్నారు. ఓటర్ల జాబితాల రూపుదిద్దుకోవడం నుంచి పోలింగ్ జరిగి ఓటర్ల లెక్కింపు వరకు రాజకీయ పక్షాలు, స్వతంత్ర అభ్యర్థుల మధ్య ఏదో ఒక రకంగా వివక్ష కొనసాగుతూనే ఉంటుంది. రాజకీయ పక్షాలకు ప్రాధాన్యత, ప్రత్యేక సౌలభ్యం కల్పించడం వలన గ్రాడ్యుయేట్ ఎన్నికల పారదర్శకత న్యూట్రాలిటీ ప్రశ్నార్థకం అవుతుంది.

భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన మహానేత దామన్న

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :01 (అన్వేషనేత్రం):

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆయన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రం గురువారం దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు అంబేద్కర్ విగ్రహం ముందు మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో మరియు 47వ వార్డు 60ఫీట్ రోడ్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన దామన్న ఆశయాలను నేటి తరం నాయకులు, కార్యకర్తలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. దామోదర్ రెడ్డి గారి సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం, కుందమల్ల శేఖర్, నర్సింగ్ మహేష్,ఉపేందర్, కత్తి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తుకు సమష్టి బాధ్యత

నేరాలు, మత్తు పదార్థాల వైపు మళ్లకుండా సమగ్ర కార్యాచరణ

శాఖల సమన్వయంతో బాలల రక్షణకు చర్యలు.. కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, అక్టోబర్ 1 (అన్వేషనేత్రం): బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. బాలల రక్షణ, హక్కుల పరిరక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణకు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బాలల రక్షణకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాల వైపు మళ్లడానికి దారితీస్తున్న పరిస్థితులు, చెడు వ్యసనాలకు గురవుతున్న కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య, ఆరోగ్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. పాఠశాలల్లో చదువుపై ఆసక్తి పెంచడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైన వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా బాలలను నేరాలకు దూరంగా ఉంచవచ్చన్నారు. చిన్న వయస్సులోనే కొంతమంది పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలతోపాటు వివిధ నేరాల్లో పాల్గొంటున్నారని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు నేరాల వైపు మళ్లడానికి గల సామాజిక, కుటుంబ, ఆర్థిక, మానసిక కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల సులభ లభ్యత, పాఠశాలలకు దూరమవడం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనిసెఫ్ బాలల రక్షణ వ్యవస్థ సాంకేతిక సలహాదారు డాక్టర్ ఇసిడోర్ ఫిలిప్స్ మాట్లాడుతూ పిల్లలను హింస, దోపిడీ, బాల కార్మికత్వం, చెడు వ్యసనాలు, నేర ప్రవృత్తులు తదితర ప్రమాదాల నుంచి రక్షించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు, సమాజం ఉమ్మడి బాధ్యత అన్నారు. బాలలకు సురక్షిత వాతావరణం కల్పించడంతోపాటు వారి హక్కులను పరిరక్షించి సరైన మార్గనిర్దేశం అందించాలన్నారు. బాలలు నేరాలకు పాల్పడిన సందర్భాల్లో కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా వారి వయస్సు, కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, కుటుంబ సహకారం, కౌన్సెలింగ్ ద్వారా వారు తిరిగి నేరాల వైపు మళ్లకుండా సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవి, శ్రీనివాస్ రావుతోపాటు విద్య, వైద్యారోగ్య, పోలీస్, యువజన, క్రీడలు, పంచాయతీరాజ్, బాలల రక్షణ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం గన్‌పార్క్‌కు కదిలిరాండి...!

అక్టోబర్ 2న దేశవ్యాప్త ఆందోళనను విజయవంతం చేద్దాం

హైద్రాబాద్,అన్వేషనేత్రం :

హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద అక్టోబర్ 2న ఐజేయూ జాతీయ కమిటీ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించనున్న దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమానికి జర్నలిస్టులు భారీగా తరలిరావాలని తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు పిలుపునిచ్చారు. చిన్న, మధ్యతరహా దినపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికల సంపాదకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో గన్‌పార్క్‌కు చేరుకుని ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాల్లోని జర్నలిస్టులు సైతం టీయూడబ్ల్యూజే--ఐజేయూతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి జర్నలిస్టు ఈ ఆందోళనలో భాగస్వామి కావాలని అధ్యక్షుడు యూసుఫ్ బాబు ప్రధాన కార్యదర్శి అశోక్ కోశాధికారి అజామ్ ఖాన్ కోరారు.

తన మాట ఒక తూటా... తనతో పోరు చేయాలంటే దమ్ముండాలి, గుండెల్లో ధైర్యం ఉండాలి.
దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి మన కొండా మురళన్న, అహంకారంతో
"నన్నెవదా ఢీకొట్టలేడు" అనుకున్న కొందరికి ఆట ఇప్పుడే మొదలైంది..
ఢీకొట్టడమే కాదు...లేచి నిలబడి కొట్టుతాడు కోలుకోలేని దెబ్బ...
ఇప్పుడు వరంగల్ తూర్పు కోటలో కొందరు ఎన్ని పిల్ల బచ్చా ఆటలు ఆడినా...
కొండా మురళన్న రాజకీయ చతురత ముందు అవన్నీ చిన్నపిల్లల ఆటలే
ఎత్తులు వేయడం అందరికీ వచ్చు...
ఆ ఎత్తులకు పైఎత్తు వేయడం అందరికీ రాదు.
అది కొండా మురళన్న స్టైల్..
అది అసలైన తెలంగాణ బిడ్డ రాజకీయ చతురత. అది మా నాయకుడి ఆట.
మీ... సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

మున్సిపల్ సిబ్బందికి ఉచిత హెల్త్ క్యాంప్

మిర్యాలగూడ అన్వేషనేత్రం :

సఫాయి మిత్రుల భద్రత,గౌరవం లక్ష్యంగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు,మున్సిపల్ సిబ్బంది కోసం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్

చిలుకూరి సుధ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కుమారి నర్రా శ్రీజా రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీషా నవీన్,వార్డు కౌన్సిలర్లు, నాయకులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం,భద్రత, సంక్షేమానికి ప్రాధాన్య చేశారు.

తుంగతుర్తి శాసనసభ్యులు గౌXX శ్రీ మందుల సామేలు

గారి తేది: 02.10.2026 శుక్ర వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 10.30 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో జరిగే గౌరవ శ్రీ మహాత్మ గాంధీ 157వ,జయంతి వేడుకలలో పాల్గొంటారు.

2. ఉదయం 11.00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తిరుమలగిరి యందు తుంగతుర్తి నియోజకవర్గ(09) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.



3. మధ్యాహ్నం 12.00 గంటలకు జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం జనగామ ఎదురుగా జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉద్యమనేత కడవెండి వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ నల్ల నర్సింహులు గారి శతజయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు

గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,నావీజ, గ్రాజా చైర్మన్ లు ,డైరెక్టర్లు, Xమీఇజ, సేవాదళ్, చీూXx, గ్రాజుXూరా వీజుణXూరా గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంథాలయ చైర్మన్లు,అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ఆ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

తదుపరి వివరాలు పర్యటన అనంతరం

ప్రజా బంధు... ప్రజల కోసం నిరంతరం! ?

పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే గొంతుక...
అన్యాయంపై నిర్భయంగా మాట్లాడే స్వరం...
ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పోరాడే నాయకత్వం...

మన ఎ.=. మోహన్
"వాయిస్ ఆఫ్ ది వాయిస్‌లెస్"

మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళా 2026

మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ – గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో 1115 చరఖాల ప్రదర్శన..

తేది: అక్టోబర్ 02, 2026.
సమయం: ఉదయం గం.08:00 ల నుండి రాత్రి గం.08:00 ల వరకు..
వేదిక లాల్ బహదూర్ శాస్త్రి ఎల్బీ స్టేడియం, బషీర్ బాగ్, హైదరాబాద్..
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

ఉద్దీపన స్టడీ మెటీరియల్ వచ్చేసింది

హైదరాబాద్,అన్వేషనేత్రం :

శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల కోసం ఉద్దీపన ఉచిత కోచింగ్ సెంటర్లో ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఉద్దీపన చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొంటారు. ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రోగ్రాం ఇవ్వవలసినదిగా కోరారు.

మధు యాష్కీ గౌడ్ ను సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

ఏఐపీసీ చైర్మన్‌గా నియామకంపై హర్షం వ్యక్తం

కొత్తగూడెం అన్వేషనేత్రం:- అక్టోబర్ 1 :-

ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఏఐపీసీ) చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో మధు యాష్కీ గౌడ్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు యాదవ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎంపీగా మధు యాష్కీ గౌడ్ అందించిన సేవలు, విదేశాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏఐపీసీ చైర్మన్‌గా ఆయనకు బాధ్యతలు అప్పగించడం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని పేర్కొన్నారు. మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్, విద్యావంతులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసేందుకు మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్‌కు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

చెంచల శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:01 (అన్వేషనేత్రం):

సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ కీ.శే. చెంచల శ్రీనివాస్ గారి దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది హాజరై, చెంచల శ్రీనివాస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, జిల్లా. సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్,వెన్న మధుకర్ రెడ్డి, నాగు నాయక్, పడిదల రవి, తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం.

అభ్యర్థుల ఎంపికపై పునరాలోచించుకొని తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే కాంగ్రెస్ రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కట్టెకోలు దీపెందర్ తీవ్ర ఆగ్రహం.

నల్లగొండ, అక్టోబర్ 1:

వచ్చే ఏడాది జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల ఎంపిక బడుగు బలహీన వర్గాలపై కాంగ్రెస్ పార్టీకున్న వివక్షకు నిదర్శనమని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణలో కులగణన నిర్వహించి దేశానికి రోల్ మోడల్‌గా నిలిచామని, సామాజిక న్యాయానికి

పెద్దపీట వేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే సమయంలో కీలకమైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతుల్యతను ఎందుకు పాటించలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్‌రెడ్డి, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, రెండు స్థానాలకూ ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడం పట్ల బీసీ వర్గాలపై తమకున్న చిన్నచూపు దీపెందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెట్ యార్డుల్లో కిచెన్ షెడ్లా?

రైతుల ప్రయోజనాలు దెబ్బతీసేలా సర్కారు నిర్ణయం

ధాన్యం నిల్వ స్థలాలను లాక్కోవడంపై అన్నదాతల ఆగ్రహం

నిర్ణయం మార్చుకోకుంటే ఉద్యమం తప్పదు: సీపీఎం, రైతు సంఘం హెచ్చరిక

ములకలపల్లి, అక్టోబరు1:

వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంట షెడ్లు నిర్మాణం... వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలం ములకలపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ పక్కన ఉన్న ధాన్యం బస్తాలు నిల్వ గూడంలో కిచెన్లుగా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రైతాంగం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటిస్తూనే, క్షేత్రస్థాయిలో అన్నదాతల నోట్లో మట్టికొట్టేలా వ్యవహరిస్తోందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీపీఎం నాయకుడు ఊకంటి రవికుమార్ మండిపడ్డారు.

అన్నదాతల కష్టార్జితానికి రక్షణ ఏదీ?

మార్కెట్ యార్డులు అనేవి రైతులు తాము పండించిన ధాన్యం, ఇతర పంటలను విక్రయించుకోవడానికి, ఎండ, వానల నుంచి కాపాడుకుంటూ తాత్కాలికంగా నిల్వ చేసుకునేందుకు ఉద్దేశించినవని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని మార్కెట్ యార్డుల్లో తగినంత స్థలం లేక, గోదాములు సరిపోక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో ఉన్న షెడ్లు, ప్లాట్‌ఫారమ్‌లను పాఠశాలల వంటశాలలకు కేటాయిస్తే తాము పండించిన ఉత్పత్తులను ఎక్కడ భద్రపరుచుకోవాలని ప్రశ్నించారు. విద్యార్థులకు భోజన పథకాలు అమలు చేయడాన్ని ఎవరూ వ్యతిరేకించరని, అయితే అందుకోసం మార్కెట్ యార్డులను ఆక్రమించడం కాకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా స్థలాలు సేకరించి కిచెన్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.

నాసిరకం పనులపై విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో జరుగుతున్న కిచెన్ షెడ్ ఆధునికీకరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారని రవికుమార్ ఆరోపించారు. ఇసుక వాడకుండా యాష్ పౌడర్ (బూడిద పొడి), నాసిరకం సిమెంట్‌తో పనులు మమ అనిపిస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కావడంతో పాటు మార్కెట్ యార్డు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణమే మార్కెట్ యార్డుల్లో కిచెన్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రైతుల అవసరాలకే షెడ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత శవ శీతలపెట్టె సేవలు:

లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా సౌకర్య కేంద్రం ప్రారంభం

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 1 (అన్వేషనేత్రం):

నల్లగొండ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సౌకర్య కేంద్రం, ఉచిత శీతలపెట్టె సేవలను గురువారం ప్రారంభించారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సేవలను ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో మృతదేహాలను భద్రపరిచేందుకు ఉపయోగపడే శీతలపెట్టెను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.నాగేశ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ బృకాంత్ వర్మ, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నేతగాని జయలత, డాక్టర్ కె.వెంకట నాగరాజు, డాక్టర్ జి.నరసింహారావు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి అలీ నాగలక్ష్మి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, లయన్స్ జిల్లా గవర్నర్ కె.వి.ప్రసాద్, ప్రాజెక్టు నిర్వాహకుడు, కంటి దాన కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కదిమి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

సుదీర్ఘ జీవితాలకు వ్యవస్థల్లో మార్పులు అవసరం

వృద్ధుల హక్కుల పరిరక్షణకు చట్టాలు..

నిర్లక్ష్యం చేస్తే న్యాయ సహాయం

ఆస్తులు ఇచ్చి పట్టించుకోకపోతే బదిలీ రద్దుకు అవకాశం

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి హిమబిందు

నల్లగొండ, అక్టోబర్ 1 (అన్వేషనేత్రం): పెరుగుతున్న ఆయుర్దాయానికి అనుగుణంగా కుటుంబ, సామాజిక, ఆరోగ్య, సంక్షేమ వ్యవస్థల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హిమబిందు అన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవడంతోపాటు అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని ఉదయాదిత్య భవన్‌లో మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

చట్టంపై అవగాహన అవసరం: వృద్ధుల సంరక్షణ, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రులు, వృద్ధ పౌరుల పోషణ, సంక్షేమ చట్టం--2007పై హిమబిందు అవగాహన కల్పించారు. 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని వృద్ధ పౌరులుగా పరిగణిస్తారని తెలిపారు. తమను తాము పోషించుకోలేని పరిస్థితిలో ఉండి, పిల్లలు లేదా బాధ్యత వహించాల్సిన వ్యక్తుల నుంచి సంరక్షణ పొందలేని వారు చట్టం కింద పోషణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పిల్లలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినా, ఆర్థికంగా ఆదుకోకపోయినా చట్టపరమైన పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు.

వృద్ధులు తమ ఆస్తులను పిల్లలు లేదా ఇతరులకు బదిలీ చేసిన తర్వాత వారు సంరక్షణ బాధ్యతలను నిర్వర్తించకుండా నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన రక్షణ పొందవచ్చని హిమబిందు తెలిపారు. చట్టంలోని 23వ సెక్షన్ ప్రకారం ఆస్తి బదిలీ సమయంలో సంరక్షణ బాధ్యతకు సంబంధించిన షరతులు ఉండి, వాటిని అమలు చేయకపోతే ఆ బదిలీని రద్దు చేయాలని కోరవచ్చన్నారు. ఆస్తులను బదిలీ చేసే ముందు వృద్ధులు న్యాయపరమైన అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.

పోషణ కోసం చట్టంలోని 5వ సెక్షన్ ప్రకారం సంబంధిత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. దరఖాస్తు విధానం, న్యాయ ప్రక్రియపై అవగాహన లేకపోయినా వృద్ధులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే అర్హతను పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. అవసరమైన వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి దరఖాస్తు దశ నుంచి కేసు పరిష్కారం వరకు సహకరిస్తామని తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రేమి కరణ్‌రెడ్డి మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం, వారి అనుభవాలను గుర్తించడం ప్రతి కుటుంబం, సమాజం బాధ్యత అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణ, కుటుంబ విలువలకు ప్రాధాన్యం ఇచ్చేలా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.

జపాన్, భూటాన్ ఉదాహరణలు: జపాన్‌లో చిన్నప్పటి నుంచే పిల్లలకు పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణ, కుటుంబ విలువలకు ప్రాధాన్యం ఇవ్వడం నేర్పిస్తారని కార్యక్రమంలో పేర్కొన్నారు. భూటాన్‌లో ఆనందానికి కుటుంబ, సామాజిక విలువలకు ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. ఈ ఏడాది అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా 'దీర్ఘాయువు యుగం: సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థల పునరాలోచన' అనే అంశాన్ని ప్రధాన సందేశంగా తీసుకున్నారు. వృద్ధుల ఆరోగ్యం, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం, హక్కుల పరిరక్షణపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమం--సాధికారత వారోత్సవాలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, నాగిరెడ్డి, మల్లికార్జున్, దన్నమ్మతో పాటు పలువురు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

హైదరాబాద్,అన్వేషనేత్రం:

రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు,వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం – 2026 కార్యక్రమం పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎస్సీ సంక్షేమ శాఖ సెక్రెటరీ విజయేంద్ర బోయి ఐఏఎస్,ఇతర అధికారులు.వయో వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పలు సంస్థలకు అవార్డులు ప్రధానం చేసిన మంత్రులు.. మంత్రి పొన్నం ప్రభాకర్..వయోవృద్ధులు కాదు.. నవ సమాజ నిర్మితులు..వయోవృద్ధుల అనుభవం, ఆలోచనలు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకం.వయోవృద్ధులను సమాజానికి మార్గదర్శకులుగా, బ్రాండ్ అంబాసిడర్లుగా గౌరవించాలి.తల్లిదండ్రులకు సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతం.

గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు వయోవృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.వయోవృద్ధుల రక్షణ, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.అవసరమైతే చట్టాల్లో నిబంధనలు మార్చి అయినా వయోవృద్ధులకు రక్షణ కల్పిస్తాం.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తోంది. వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ బస్ పాస్‌లు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఆర్టీసీని తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి. సీసీఎస్ ,పిఎఫ్ తదితర బకాయిల చెల్లింపులు చేస్తున్నాం.రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం. త్వరలోనే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు కార్యాచరణ ప్రకటిస్తాం."మీ సమస్యలు ఎప్పుడైనా చెప్పుకోండి.. ప్రభుత్వం పరిష్కారం చేస్తుంది." వయోవృద్ధుల అనుభవం కుటుంబ అభివృద్ధికి, ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడాలి.

దేవని సతీష్ మాదిగ కి గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

తెలంగాణ చర్మకారుల రాష్ట్ర సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ

మాల మహానాడు నాయకుడు బైరి రవికుమార్

అన్వేషనేత్రం,భద్రాది కొత్తగూడెం :

భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నందుగల ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు దాసరి శ్రీనివాస్ 50 డివిజన్

కార్పొరేటర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ చర్మకారుల రాష్ట్ర సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 1995 నుండి కృష్ణ మాదిగ తో పాటు ఎమ్మార్పీఎస్ ఫౌండర్ గా ఉమ్మడి రాష్ట్రంలో అలుపెరుగని సామాజిక పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ 2001 నుండి 2014 వరకు తెలంగాణ సాధనలో తెలంగాణ సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసి 2023 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం 3 పార్లమెంట్ ఎసి స్థానాలు గెలిపించడంలో కీలక పాత్ర పోషించడంతోపాటుగా, జహీరాబాద్ ఎంపీ సురేష్ హెక్టార్ గెలుపు కొరకు ఉమ్మడి రాష్ట్రంలో మాజీ మంత్రి అయిన ఏ.చంద్రశేఖర రావు ద్వారా చర్మకారుల సంఘాల ఆధ్వర్యంలో జహీరాబాద్ లో బూట్ పాలిష్ వంటి కార్యక్రమాలు చేసి జహీరాబాద్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించడంలో కీలక పాత్ర పోషించి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని కొల్లగొట్టిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫామ్ హౌస్ పై మాదిగ డప్పులతో వేలాదిమందితో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా కార్యక్రమాలు చేసి నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు ముఖ్యమంత్రి కి దళిత ప్రజా ప్రతినిధులను ఎప్పటికప్పుడు అండదండలుగా ఉంటూ ఎవరు వచ్చినా సరే ముందుండి కొట్లాడే శక్తి అయినటువంటి దేవని సతీష్ మాదిగకే ఎమ్మెల్సీ కేటాయించాలి అని యావత్ తెలంగాణ వ్యాప్తంగా చర్మకారుల సంఘాలు, మాదిగ మాదిగ ఉపకులాల సంఘాలు మాల,మాల ఉపకులాల సంఘాల మద్దతుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలియపరచడం జరిగింది.

ఎమ్మార్పీఎస్ ఫౌండర్ అయినటువంటి మందకృష్ణ మాదిగ ని బిజెపి అక్కున చేర్చుకొని గౌరవప్రదమైనటువంటి పద్మశ్రీ అవార్డుని ఇవ్వడం జరిగింది. ప్రజా ప్రభుత్వంలో 80 శాతం షెడ్యూల్ ప్రజానీకం ఉన్నటువంటి సామాజిక వర్గానికి చెందిన దేవని సతీష్ మాదిగ కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేలేటి వెంకటేశ్వరరావు, దాసరి సారధి, అనుముల వీరయ్య, వలస సీతారాములు, దాసరి లక్ష్మీ, కూసపాటి నర్సింగ్, కూసపాటి పవన్, ప్రభు, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు 100 శాతం కేంద్రం కొనుగోలు చేయాలి

ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా కేంద్రం చిత్తశుద్ధి చూపించాలి: మంత్రి తుమ్మల

హైదరాబాద్,అక్టోబర్ 1:

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం,ఎస్పిఐ ,పొడి కాలం, విత్తిన విస్తీర్ణం,నేల తేమ,రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని,దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు.కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని

పేర్కొన్నారు.సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు. మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన

మద్దతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027–28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్దతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, మార్కెటింగ్ ఎండి రాహుల్ రాజ్ మరియు హార్టికల్చర్ ఎండి యాస్మిన్ బాషా పాల్గొన్నారు.

తెలంగాణ సోషియో ఎకనామిక్ ఎనాలిసిస్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

హైద్రాబాద్, అన్వేషనేత్రం :

హైదరాబాద్ నిజాం కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వన్ డే సింపోసియం ఆన్ తెలంగాణ సోషియో ఎకనామిక్ ఎనాలిసిస్ కార్యక్రమ పోస్టర్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం

అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల్లోకి వెళ్తున్న తీరుపై విశ్లేషణ జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాం కాలేజీ ప్రొఫెసర్లు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లలో అడుగుపెట్టిన వెంటనే పట్టణం పులకించిపోయిందని, ప్రజల్లో ఉత్సాహం, ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి, పేదల పక్షపాతి, దళితుల పక్షపాతి అని కొనియాడారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లో ఆందోళన మొదలైందని విమర్శించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా సిరిసిల్ల ప్రజలకు ఏం చేశారో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

చేనేత కార్మికుల ఆత్మహత్యలపై ఫైర్:

సిరిసిల్ల చేనేత రంగం గురించి మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు పలువురు చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి కుటుంబాలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలవలేదని ఆరోపించారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలను కూడా సక్రమంగా నిర్వహించలేదని మండిపడ్డారు."సిరిసిల్లకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో తెలంగాణ ప్రజలకు వివరించాలి" అని కేటీఆర్ ను ప్రశ్నించారు. ఉద్యమం పేరుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను

వాడుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, దళితులు, బీసీలకు గత పాలనలో న్యాయం జరగలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ హామీలు అమలు:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.యువతకు మెరుగైన విద్య కోసం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.సిరిసిల్ల ప్రజలు కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలిపిస్తే, సిరిసిల్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి మంత్రి పదవి కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన గత పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని, గత పాలనపై తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

శ్రమదానంతో పరిశుభ్రతకు బాటలు.. మున్సిపల్ కమిషనర్ వి. హనుమంత రెడ్డి

సూర్యాపేట అక్టోబర్ :01 (అన్వేషనేత్రం):

శ్రమదానంతో పరిశుభ్రతకు బాటలు వేయవచ్చని మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో తొలిసారిగా కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. వార్డుల్లో శ్రమదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వార్డులను తీర్చిదిద్దవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, మాజీ కౌన్సిలర్లు మాలోత్ కమల చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న, జలగం వెంకన్న పొడపంగి సైదులు మామిడి హుస్సేన్ ధరావత్ నిఖిల్ బాణాల శీను మెరుగు రమేష్ నాయుడు, చిట్యాల ఎల్లయ్య ఆర్పీలు ప్రభావతి శైలేంద్ర నాగమణి కవిత వార్డ్ ఆఫీసర్ నాగార్జున, వార్డు జవాన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ రికార్డ్ బ్రేక్..

5 రోజుల్లో 3మెడల్స్ గెలిచిన గుల్వీర్

సియా క్రీడల్లో భారత అథ్లెట్స్ పతకాల పంట పండిస్తున్నారు. మూడు పతకాలు సాధించిన రెండవ భారతీయ అథ్లెట్‌గా గుల్వీర్ సింగ్ నిలిచారు. గతంలో ఈ చారిత్రాత్మక రికార్డు దిగ్గజ భారతీయ అథ్లెట్ పి.టి. ఉష పేరిట ఉండేది. పి.టి. ఉష 1986 సియోల్ ఆసియా క్రీడల్లో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని గెలుచుకున్నారు. 1986 ఆసియా క్రీడల తర్వాత మొదటిసారిగా ఒక భారతీయ క్రీడాకారుడు పతకాల హ్యాట్రిక్ సాధించాడు. ఆసియా క్రీడలలో గుల్వీర్ ప్రయాణం ఒక సినిమా కథను తలపించేలా సాగింది. అతను కేవలం ఐదు రోజుల్లోనే నాలుగు పరుగుల పోటీలలో పాల్గొన్నాడు. 1,500 మీటర్ల నుండి 10,000 మీటర్ల వరకు జరిగిన వివిధ ఈవెంట్లలో అతను ట్రాక్‌పైకి దిగి, ప్రతిసారీ పతకం సాధించాడు.గుల్వీర్ సాధించిన చారిత్రాత్మక హ్యాట్రిక్ పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంతో మొదలైంది. అతను ఈ పందెన్ని 28:29.38 నిమిషాల్లో పూర్తి చేసి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత 1,500 మీటర్ల పరుగులో 3:36.72 సమయంతో తన వ్యక్తిగత అత్యుత్తమ రికార్డును నమోదు చేసి మరో రజత పతకాన్ని సాధించాడు. వరుసగా మూడు రేసుల వల్ల కలిగిన ఒత్తిడి, అలసట ఉన్నప్పటికీ, గుల్వీర్ ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో 13:32.75 సమయంతో మూడవ స్థానంలో నిలిచి, అతను కాంస్య పతకాన్ని సాధించాడు. జపాన్‌లో ఐదు రోజుల్లో మూడు పతకాలు సాధించడం ద్వారా గుల్వీర్ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించాడు. ఈ ఘనతతో భారత అథ్లెటిక్స్ చరిత్రలో అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆసియా క్రీడల తర్వాత ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ అటువంటి ప్రదర్శనే చేసి భారత్ కోసం పతకం సాధించాలని గుల్వీర్ ఆశిస్తున్నాడు. ఆసియా ఒలింపిక్స్‌లో గుల్వీర్ సింగ్ రికార్డు బ్రేక్ చేయడమే కాకుండా వరుసగా నాలుగు పతకాలు సాధించడం పట్ల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. నీలాంటి వాళ్లు దేశఖ్యాతిని పెంచిన ఛాంపియన్స్ అంటూ కితాబిచ్చారు.

కోహ్లీని స్వేచ్ఛగా ఆడనిస్తే ఒంటిచేత్తో గెలిపిస్తాడు

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రశంసల వర్షం

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రశంసల వర్షం కురిపించాడు. తిరువనంతపురం వేదికగా పర్యాటక వెస్టిండీస్ జట్టుతో ఆదివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ గిల్, స్టార్ ఆటగాడు కోహ్లీ శతకాలతో రెచ్చిపోయారు. ఫలితంగా ప్రత్యర్థి నిర్దేశించిన 295 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా 41.4 ఓవర్లలోనే చేరుకుంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ గిల్ స్పందిస్తూ, మ్యాచ్ అనంతరం కెప్టెన్ శుభ్మన్ గిల్ మాట్లాడుతూ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. 'విరాట్ భాయ్‌ను తన ఆటను ఆస్వాదించనివ్వాలి. అతడిని ఎలాంటి ఒత్తిడికి గురిచేయాల్సిన అవసరం లేదు. తనదైన రోజున ఎలాంటి మ్యాచ్‌నైనా ఒంటిచేత్తో గెలిపించగల సత్తా అతడికి ఉంది. ప్రస్తుతం కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు' అని గిల్ అన్నాడు.

ఇదే మ్యాచ్‌లో కోహ్లీ 15,000 వన్డే పరుగుల మైలురాయిని అందుకోవడం విశేషం. తన సెంచరీ సంతోషాన్నిచ్చినా, మ్యాచ్‌ను ముగించలేకపోయాననే స్వల్ప అసంతృప్తి ఉందని గిల్ వ్యాఖ్యానించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో కోహ్లీ 88 బంతుల్లో 139 పరుగులు చేయగా, గిల్ 110 రన్స్ చేశారు. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యాన్ని దక్కించుకుంది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

థియేటర్లలో తమన్నా కోసం ఛర్ పూజ..

బాలీవుడ్ నటులు సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటించిన 'ది వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లలో ప్రస్తుతం ఒక అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. ముఖ్యంగా బీహార్, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రేక్షకులు సినిమా హాళ్లను ఛర్ పూజ వేడుకలకు వేదికలుగా మార్చేస్తున్నారు. ఈ చిత్రంలో బీహార్ ప్రజల అతిపెద్ద పండుగైన ఛర్ పూజ నేపథ్యంలో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. అంతేకాకుండా, 'బీహార్ కోకిల'గా ప్రసిద్ధి చెందిన దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన సుప్రసిద్ధ 'ఛఠీ మైయా' భక్తిగీతాన్ని ఈ సినిమాలో చేర్చారు. థియేటర్లలో ఈ పాట వస్తున్న సమయంలో ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రేక్షకులు తమ ఇళ్ల నుంచి 'ఠేకువా' అనే సంప్రదాయ పిండివంటను ప్రసాదంగా తీసుకువచ్చి, ఆ పాట ప్రసారమవుతున్న సమయంలో తోటి ప్రేక్షకులకు పంపిణీ చేస్తున్నారు. కొన్ని థియేటర్లలో ప్రేక్షకులు ఛర్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రాలతో సినిమాకు హాజరవుతుండటం విశేషం. సినిమా ప్రదర్శనను ఒక పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తూ వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

స్టేజ్‌పైనే యాంకర్ సుమ కన్నీళ్లు!

టాలీవుడ్‌లో యాంకర్ సుమ కనకాల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన యాంకరింగ్ శైలితో ప్రేక్షకులను అలరిస్తున్న సుమ.. సినిమా ఈవెంట్లు, ప్రీ రిలీజ్ వేడుకలు, టీవీ షోలు, ప్రమోషనల్ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎలాంటి ఈవెంట్ అయినా తన మాటతీరుతో, చురుకైన టైమింగ్‌తో, హాస్యంతో నడిపించగల యాంకర్‌గా సుమకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మాతృభాష తెలుగు కాకపోయినా.. తెలుగుపై పట్టు సాధించి అద్భుతంగా మాట్లాడటం ఆమెకు మరో ప్రత్యేకత. సుమ తన కెరీర్‌ను నటిగా ప్రారంభించారు. పలు సీరియల్స్‌లో నటించిన ఆమె.. 'వేయిపడగలు' సీరియల్‌తో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత యాంకరింగ్ వైపు అడుగులు వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. చిన్న సినిమాల నుంచి స్టార్ హీరోల సినిమా వరకు దాదాపు అన్ని రకాల సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేస్తూ వచ్చారు. టెలివిజన్ షోలతో పాటు సినిమా ప్రమోషన్లలోనూ సుమ పేరు ఒక బ్రాండ్‌గా మారిపోయింది. ఇలాంటి సుదీర్ఘ ప్రయాణం సాగించిన సుమకు తాజాగా స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఈ ప్రత్యేకమైన సంఘటన చోటుచేసుకుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434